క్లుప్తంగా

భగవద్గీత పోటీల్లో బంగారుపతకం



బంగారుపతకం తీసుకుంటున్న మంగతాయారు

ఏన్కూరు: ఆన్‌లైన్‌లో నిర్వహించిన భగవద్గీత పోటీల్లో ఏన్కూరుకు చెందిన పసుమర్తి మంగ తాయారుకు బంగారుపతకం లభించింది. గత నెల నెల 20న జరిగిన పోటీల్లో ఆమె బంగారు పతకం గెలుచుకోగా ఆదివారం మైసూర్ దత్త పీఠం గణపతి సచ్చినాంద స్వామీజీ చేతుల మీదుగా పతకం అందుకున్నారు. ఆమెను శివాలయం కమిటీ బాధ్యులు, ఆర్యవైశ్యసంఘం నాయకులు అభినందించారు.

దాడితో కాంగ్రెస్‌కు సంబంధం లేదు..

కొణిజర్ల: మండలంలోని గుబ్బగుర్తికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ బానోత్ సునీల్‌పై జరిగిన దాడితో కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని కాంగ్రెస్ నాయకుడు సూరంపల్లి రామారావు తెలిపారు. పెద్ద రాంపురానికి చెందిన వి.కిషోర్ అనే సునీల్‌పై దాడికి పాల్పడగా కొందరు కిషోర్‌ను కాంగ్రెస్ కార్యకర్తగా చిత్రీకరిస్తున్నారని పేర్కొన్నారు. అయితే, ఆయనకు తమ పార్టీలో ఎలాంటి సంబంధంలేదని స్పష్టం చేశారు.

ఐదుగురిపై వరకట్న వేధింపుల కేసు

కల్లూరు: మండలంలోని కప్పలబంధంకు చెందిన వివాహితను వరకట్నం కోసం వేధిస్తున్న భర్తతో పాటు మరో నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన తేళ్లూరి స్వప్న, పరిగడపు గోపీకి రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆతర్వాత కొన్నాళ్లకు ఆయనతో పాటు అత్తమామలు దేవమణి, కృష్ణయ్య, ఆడబిడ్డ రాధ, ఆమె భర్త శ్రీనివాసరావు ఐదు కుంటల స్థలాన్ని విక్రయించి రూ.5 లక్షలు తేవాలని స్వప్నను వేధిస్తున్నారు. దీంతో ఆదివారం ఆమె ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు.

తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలిగా సరస్వతి



సరస్వతిని సన్మానిస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్: టీడీపీ తెలుగు మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా పోట్రు సరస్వతి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆదివారం సత్తుపల్లిలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తిమ్మిడి రాంబాబు ఆధ్వర్యాన సన్మానించారు. నాయకులు రమ్య, విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, నర్సింహారావు, రమేష్, చెన్నకేశవ, శ్రీకాంత్, ప్రసాద్, నాగార్జున, పి.రామారావు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు



బ్యాంక్ మేనేజర్ వీరస్వామిని సన్మానిస్తున్న రమణగుప్తా, నాగేశ్వరరావు

మధిర: ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల రమణగుప్తా, రిటైర్డ్ ఎంపీడీఓ మాధవరపు నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని సిరిపురం గ్రామంలోని ఎస్‌బీఐ బ్రాంచ్‌లో మేనేజర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై వెళ్తున్న వీరస్వామిని ఆదివారం బ్యాంక్‌లో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

ఉచిత వైద్య శిబిరం

బోనకల్: మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. వైద్యాధికారి పవన్‌కుమార్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో క్యాంప్ నిర్వాహకులు పవన్, అమర్‌నాథ్, నిఖిల్, గిరి, కొండల్‌రావు, రోషన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని పెద్దమునగాలలో శ్రీరక్షహాస్పిటల్ ఖమ్మం వారిచే ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ శ్రీనివాసరావు ప్రారంభించారు. బీపీ, షుగర్, కిడ్నీ, ఉదర సంబంధిత వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. అనంతరం రూ.3 వేలు విలువ చేసే ఉచిత హెల్త్‌కార్డులను అందజేశారు. కార్యక్రమంలో సురక్ష ఆస్పత్రి ఎండీ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సాదిక్ పాషా పాల్గొన్నారు.

పచ్చదనంపై పట్టింపేది..?

- విస్తరిస్తున్న ఓపెన్‌కాస్టులు
- మొక్కలు నాటడంపై సింగరేణి నిర్లక్ష్యం
- సత్తుపల్లిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం



సింగరేణి ఓపెన్‌కాస్టు గని



సత్తుపల్లి పట్టణం వ్యూ

సత్తుపల్లిటౌన్: పచ్చని అడవులు.. హరితవనంలా పరిసరాలతో ఉండే సత్తుపల్లి ప్రాంతం బొగ్గుగనుల విస్తరణతో కళావిహీనం అవుతోంది. జాతీయ రహదారికి ఇరువైపులా ఆహ్లాదాన్ని పంచుతుండేవి. వీధివీధిన మొక్కలు నాటి పరిరక్షిస్తాం.. పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా చూస్తామని సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీ ఆ మాటేమరిచింది. మొక్కలు పెంచటంలో సింగరేణి నిర్లక్ష్యం వహించటంతో సత్తుపల్లిలో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మొక్కలు పంపిణీ చేస్తున్నా.. కాలుష్య కోరల్లో నుంచి సత్తుపల్లిని బయటపడేయలేకపోతున్నాయి. సింగరేణి చొరవ చూపిస్తేనే సత్తుపల్లి పచ్చదనంతో ఉంటుందని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడుతున్నారు.

విస్తరిస్తున్న ఓపెన్‌కాస్టులు..

సత్తుపల్లిలో సింగరేణి ఓపెన్‌కాస్టు బొగ్గుగనులు 2005లో ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి ఒక్క గనితో ప్రారంభమై ప్రస్తుతం మూడు ఓపెన్ కాస్టు గనులకు విస్తరించింది. దీనికితోడు సీహెచ్‌పీ ద్వారా రైల్వే బొగ్గులోడింగ్ చేస్తుండటంతో కాలుష్యం విపరీతంగా పెరిగింది. సత్తుపల్లి, కిష్టారం, రేజర్ల ప్రాంతాల ప్రజలు కాలుష్యం కోరల్లో చిక్కుకొని అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారు. మొక్కలు పెంచండి.. పర్యావరణాన్ని కాపాడండి అంటూ సింగరేణి యాజమాన్యం గొప్పలు చెపుతోంది. వేలాదిగా మొక్కలు పంపిణీ చేస్తున్నామని కాగితాల్లో లెక్కలు చూపిస్తూ ప్రచార ఆర్భాటాలకు పోతున్న యాజమాన్యం పర్యావరణంపై మాత్రం దృష్టి పెట్టడం లేదని సత్తుపల్లి ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తీవ్ర స్థాయిలో ఉష్ణోగ్రతలు..

బొగ్గు తవ్వకాలు ప్రారంభమైనప్పటి నుంచి ఏడాదికేడాదికి సత్తుపల్లి ప్రాంతంలో ఎండలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. ఈ ఏడాది సుమారు 50 డిగ్రీల వరకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు చేసుకుంటున్నాయి. పరిస్థితి ఎంత తీవ్రంగా ఉన్నా సింగరేణి సహాయ చర్యలు చేపట్టడంలో మాత్రం మిన్నకుండిపోతుంది. మొక్కలు నాటడం మరిచిన సింగరేణి.. నాటిన మొక్కలను సైతం పరిరక్షించటంలోనూ నిర్లక్ష్యం వహిస్తూ ప్రజల భద్రతలను గాలికొదిలేస్తుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణ కాలుష్య ప్రభావంతో ఇటీవల కాలంలో సత్తుపల్లి ప్రాంత ప్రజలు ఎక్కువగా చర్మ, శ్వాసకోశ వ్యాధులు, ఉబ్బసం, కేన్సర్, కిడ్నీ సంబంధిత వ్యాధులతో అలమటిస్తున్నారు. గనుల తవ్వకాలతో కోల్పోయిన పచ్చదనాన్ని పునరుద్ధరించేందుకు సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పచ్చదనంపై దృష్టి సారించాలి..



సత్తుపల్లి ప్రాంతంపై సింగరేణి ప్రభావం తీవ్రంగా ఉంది. ఇతర ప్రాంతాల కంటే ఓపెన్‌కాస్టులు విస్తరించటం వల్ల సత్తుపల్లిలో అధిక ఉష్ణోగ్రతలతో ఇబ్బందులు పడుతున్నారు. తప్పని సరిగా సింగరేణి యాజమాన్యం బాధ్యతగా ఉపశమన చర్యలు చేపట్టాలి. పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి.
– బి.మధుసూదన్‌రాజు, పర్యావరణ ప్రేమికుడు, సత్తుపల్లి

దేశానికే రోల్ మోడల్



సత్తుపల్లిలో మోటార్ సైకిల్‌ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



వైరా: ఏసీపీని సత్కరిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్, జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి



ముదిగొండ: మాట్లాడుతున్న సీఐ రాజిరెడ్డి

- ఘనంగా పోలీస్ సురక్ష దినోత్సవం
- వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

సత్తుపల్లి: యావత్ భారత దేశానికే రోల్ మోడల్‌గా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. స్థానిక జేవీఆర్ కళాశాలలో ఆదివారం కల్లూరు ఏసీపీ రామానుజం అధ్యక్షతన పోలీసుల దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం రాగానే హోంగార్డులకు వేతనాలను పెంచారని, పోలీసులకు ప్రత్యేక అలవెన్సులు, వారంతపు సెలవులు కల్పించారన్నారు. సీసీ కెమెరాల కోసం ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.10 లక్షలు, సింగరేణి సంస్థ నుంచి రూ.10 లక్షలు అందిస్తామని, సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి, తల్లాడ పంచాయతీలలో చర్చించి సీసీ కెమెరాలకు మరిన్ని నిధులు వచ్చేలా తమవంతు ప్రయత్నం చేస్తానన్నారు. అనంతరం కల్లూరు ఏసీపీ రామానుజం, బెటాలియన్ కమాండెంట్ ఎండీ జమీల్‌పాషా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తొమ్మిదేళ్లల్లో పోలీసులకు మౌళిక సదుపాయాలు కల్పించటంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నుంచి గంగారం వరకు మోటారుసైకిల్ ర్యాలీని నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో అగ్నిమాపక సిబ్బంది చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ సూర్యనారాయణ, సింగరేణి పీఓ ఎస్.వెంకటాచారి, మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ సుజలారాణి, మున్సిపల్ కమిషనర్ కె.సుజాత, ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీలు హైమావతి, అల్లెఖ్య, జెడ్పీటీసీలు రామారావు, అజయ్‌కుమార్, అధికారులు, పోలీస్, అగ్నిమాపక, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల సంక్షేమమే ధ్యేయంగా..

వైరా: పోలీసుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. ఆదివారం వైరాలో తెలంగాణ దశాబ్ది త్సవాల్లో భాగంగా పోలీస్ సురక్షా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు, ప్రజా ప్రతినిధులు బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, వైరా ఏసీపీ రహమాన్, సీఐలు సురేష్, మురళి, ఎస్సైలు సురేష్, శంకర్, కవిత, ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడలో సొసైటీ కార్యాలయం వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్, ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: ముదిగొండలో ఆదివారం ప్రజలు, ప్రజాప్రతినిధులతో కలిసి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల సీఐ రాజిరెడ్డి మాట్లాడారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పించాలని, శాంతి ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. సమావేశంలో ఎంపీపీ హరిప్రసాద్, ఎస్సై నరేష్, నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, మల్లయ్య, ఎర్రవెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించిన సురక్ష దినోత్సవం కార్యక్రమంలో ఎస్సై సురేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదివారం ఎస్సై సురేష్‌ను మధిర మాజీ ఏఎంసీ చైర్మన్ రామకృష్ణ, ఎంపీపీ శిరీష, ఎంపీపీ అప్పారావు, ఎంపీటీసీ మస్తాన్‌వలీ, మండల కోఆప్షన్ సభ్యులు బాబుసా తదితరులు అభినందించారు. శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాంబశివరావు, శ్రీనివాసరెడ్డి, నాయకులు సాంబశివరావు, శ్రీనివాసరావు, రవి, సత్యనారాయణరెడ్డి, కిషోర్, రామకోటేశ్వరరావు, హుస్సేన్, విజయ్, ప్రకాష్ తదితరులున్నారు.

కారేపల్లి: మండలంలోని ఎర్రబోడు గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం 'తెలంగాణ పోలీస్'అనే అంశంపై ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై రామారావు ఎర్రబోడు సర్పంచ్ సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కల్లూరు: మేజర్ పంచాయతీ ఆవరణలో ఆదివారం ఎస్సై రఘు అధ్యక్షతన సురక్ష దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ సీఐ హనూక్ పాల్గొని మాట్లాడారు. పదేళ్లుగా పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్, మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం: మాట్లాడుతున్న ఎస్సై సురేష్



కారేపల్లి: మాట్లాడుతున్న ఎస్సై రామారావు



తల్లాడ: మాట్లాడుతున్న ఎస్సై సురేష్

విద్యారంగం అభివృద్ధికి ప్రాధాన్యత



కల్లూరు రూరల్: బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, చిన్నారులు

సత్తుపల్లిటౌన్/కల్లూరురూరల్: విద్యారంగ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ దార్శనికతో మన ఊరు – మన బడి, మనబస్తీ వంటి పథకాలకు అనేక నిధులు కేటాయిచారన్నారు. సత్తుపల్లి పట్టణంలోని పాతసెంటర్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం చిత్తలూరి ప్రసాద్ అధ్యక్షతన, కల్లూరులోని కప్పలబంధం గ్రామంలో హెచ్‌ఎంలు బిశ్రీనివాసరావు, రమేష్ ల అధ్యక్షతన ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రత్యేకతలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫాం పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జెడ్పీటీసీ రామారావు, ఆత్మకమిటీ చైర్మన్ వాసు, కౌన్సిలర్లు ప్రసాద్, అనీల్, అంకమరాజు, సర్పంచ్ నందగిరి ప్రసాద్, ఎంఎసీ చైర్మన్ సత్యం, ఉపాధ్యాయులు రాంబాబు, ఆనంద్‌బాబు, రాములు, మాధవి, నాగమణి అంగన్‌వాడీటీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి తిరునాళ్లలో ప్రత్యేక పూజలు..

సత్తుపల్లిరూరల్: మండలంలోని రామగోవిందాపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పెద్దమ్మతల్లి తిరునాళ్ల మహోత్సవాలలో ఎమ్మెల్యే సండ వెంకటవీరయ్య పాల్గొని అమ్మవారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. సర్పంచ్ బి.శ్రీనివాసరావు, జెడ్పీటీసీ రామారావు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయంలో..



కుర్నవల్లిలో హోమ గుండం వద్ద పూజలు చేస్తున్న అర్చకులు

తల్లాడ: ఈ నెల 7న మండలంలోని కుర్నవల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి దేవాలయం సన్నిధిలో అభయాంజనేయ స్వామి రాతి విగ్రహం ప్రతిష్ఠాపన సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. వేద పండితులు హోమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజా, కర్మణ పుణ్యాహావచనం, అగ్ని మదన, అగ్ని ప్రతిష్ఠ సూర్య నమస్కారాలు జరిగాయి. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

రాజీ మార్గమే.. రాజమార్గం

కారేపల్లి: నేటి నుంచి (సోమవారం) ఖమ్మంలో జరిగే లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న తమ కేసులను రాజీ పడి తొలగించుకోవాలని కారేపల్లి ఎస్సై పి.రామారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో పట్టుబడిన డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసుల వారు కోర్టులో జరిమానా చెల్లించి కేసులు రాజీ పరుచుకోవాలని సూచించారు. దీంతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు కాబడిన వారు ఇరుపక్షాలు రాజీకి వచ్చి లోక్ అదాలత్‌లో తమ కేసులను కొట్టివేయించుకోగలరని కోరారు. మరిన్ని వివరాలకు కారేపల్లి ఎస్సై పి.రామారావు 87126 59141, కోర్టు కానిస్టేబుల్ నాగేశ్వరరావు 89787 39373 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

గుడి నిర్మాణానికి విరాళం



పాండవుల గుడి వద్ద సమావేశమైన ముదిరాజ్ నాయకులు

కారేపల్లి: కారేపల్లి పెద్దమ్మతల్లి ఆలయ సమీపంలో ఉన్న పాండవుల గుడి పునర్నిర్మాణానికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ కాట్రావత్ మోహన్‌నాయక్ హాజరై.. పాండవుల గుడి పునర్నిర్మాణానికి రూ.లక్ష విరాళం ప్రకటించారు. వందేళ్ల చరిత్ర ఉన్న పాండవుల ప్రతిమలు రావిచెట్టు కింద షెడ్డులో తాత్కాలికంగా ఏర్పాటు చేయటం జరిగిందని, గుడి నిర్మాణానికి గ్రామ ప్రజలు ముందుకు రావాలని ముదిరాజ్ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు తురక రాంబాబు, సాంబయ్య, పెద్దమ్మ సత్యం, తురక రవి, అనీల్, సంపత్, వెంకటేశ్వర్లు, సీతారాములు, బాలరాజు, నాగరాజు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ విజయోత్సవ కార్యక్రమం

కొణిజర్ల: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం వైరాలోని పరుచూరి గార్డెన్‌లో విద్యుత్ విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పెద్దగోపతి డివిజన్ ఏడీఈ తిలక్, ఏఈలు సురేష్, స్వాతిలు తెలిపారు. ఈ సభ ఉదయం 10 గంటలకు మొదలవుతుందని పేర్కొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

ఎర్రుపాలెం: బీజేపీని గ్రామాల్లోని బూత్‌స్థాయి నుంచి మరింతగా బలోపేతం చేయాలని మధిర నియోజకవర్గ పరిశీలకుడు (విస్తారక్) రవిచంద్ కోరారు. ఆదివారం మండలంలో జమలాపురం, వెంకటాపురం కంద్రిక, సత్యనారాయణ పురం, గట్లగౌరారం గ్రామాల్లో బూత్‌స్థాయి సమావేశాలను నిర్వహించారు. బూత్ కమిటీల సభ్యులు, ఇన్‌చార్జ్‌లతో విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఆ దిశగానే కార్యకర్తలు, నాయకులు బాగా పని చేయాలని, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు, మండల ఇన్‌చార్జ్, జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, మండల కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు కోటేశ్వరరావు, గోపాలరావు, రాము గౌడ్, దనుంజయ శర్మ, శివమణి రెడ్డి, కన్నా రామకృష్ణ, గోపాలరావు, కృష్ణారెడ్డి, గోపి, కోటి, స్వర్ణ వెంకటేశ్వరావు తదితరులు ఉన్నారు.

వెన్నవెల్లిలో కంటి వెలుగు ప్రారంభం

కల్లూరురూరల్: మండలంలోని వెన్నవెల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమన్నారాయణ ఎంపీటీసీ సుబ్బారావు, వైద్యురాలు తబుస్సుమ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



రవికుమార్‌కు నగదు అందిస్తున్న సభ్యులు

కారేపల్లి: చీమలపాడు దుర్ఘటనలో కాలు కోల్పోయిన ఆటో డ్రైవర్‌కు కారేపల్లి ఆటో యూనియన్ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. ఆదివారం వెంకిట్యాతండా గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ రవికుమార్‌కు రూ.10 వేలు అందించారు. ఆటో యూనియన్ అండగా ఉటుందన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు ప్రభాకర్, ఉపాధ్యక్షుడు రవినాయక్, కార్యదర్శి పెంటయ్య, కోశాధికారి భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు..

కొణిజర్ల: మండలంలోని తీగలబంజర గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు ఏలూరి శ్రీనివాసరావు పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అదించారు. బీఆర్ఎస్ మండల నాయకుడు రామారావు, జీడయ్య, సుడా డైరెక్టర్ కృష్ణయ్య, సర్పంచ్ అఫ్జల్‌బీ, దేవేందర్ పాల్గొన్నారు.

ఈత నేర్చుకున్న వారికి సర్టిఫికెట్లు



బాలలకు సర్టిఫికెట్లు, పతకాలు అందజేస్తున్న సీఐ సురేష్

వైరా: వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతి అనంతరాములు మెమోరియల్ అవార్డులను సీఐ తాటిపాముల సురేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు ఆదివారం అందజేశారు. వైరా రిజర్వాయర్‌లో వేసవి సెలవుల్లో ఈత నేర్చుకున్న 120 మంది బాలబాలికలకు వారు సర్టిఫికెట్లతో పతకాలు అందజేసి అసోసియేషన్ బాధ్యులను అభినందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు చింతనిప్పు వెంకటయ్యతో పాటు ఊరుకొండ వెంకటేశ్వరరావు, దూళిపాల నరసింహారావు, పెద్దిరెడ్డి రామకృష్ణ, బండారుపల్లి రవీంద్రబాబు, చావా శ్రీనివాసరావు, గురువులు కంకణాల అర్జునరావు, ఊరుకొండ శ్రీనివాసరావు, ఏలూరి వెంకటేశ్వరరావు, రాంబాబు, నాగరాజు, మధు, సత్యేంద్ర పాల్గొన్నారు.

ప్రజలకు అసౌకర్యం కలగనివ్వొద్దు..



సింగరేణిలో ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న జీఎం జక్కం రమేష్

సత్తుపల్లిరూరల్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించే సింగరేణి సంబురాలు ఏర్పాట్లను ఆదివారం కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు, ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు, ప్రజలకు అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఎస్‌ఓటు జీఎం కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ రఘురామిరెడ్డి, ఏజీఎం సామ్యూల్ సుధాకర్, సివిల్ డీజీఎం రామకృష్ణ, జేవీఆర్ ఓసీ పీఓ వెంకటాచారి, వీకేఓసీ పీఓ రమేష్, మదీనాబాషా, సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మధిర/ఎర్రుపాలెం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూమాటి నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. మధిరలో, ఎర్రుపాలెంలో ఆదివారం రాత్రి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్‌ను ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందజేయటం జరిగిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దళితులకు మూడెకరాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు, రైతు రుణమాఫీ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వంటి పథకాలను అమలు చేయటలో వైఫల్యం చెందిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బండారు నర్సింహారావు, అనుమోలు కృష్ణారావు, కడియం శ్రీనివాసరావు, కంచర్ల వెంకటనర్సయ్య, షేక్ ఇస్మాయిల్, గుడేటి బాబురావు, దేవరకొండ వెంకటరత్నం, షేక్ లాలా, సూరంశెట్టి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మున్సిపాలిటి కౌన్సిలర్ కోనా ధనికుమార్, సైదల్లిపురం సర్పంచ్ చిట్టిబాబు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజు, బీసీ సెల్ అధ్యక్షుడు బుచ్చిరామయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్, బిట్రా ఉద్దండయ్య, కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్‌కుమార్, సంపనాల రామకృష్ణ, ఆదిమూలపు శ్రీనివాసరావు, మైలవరకు చక్రి, జమీల్‌పాషా, సందీప్‌కుమార్, బొల్లెపోగు సత్యానందం తదితరులు పాల్గొన్నారు.